విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



మద్యం దుకాణం దూరంగా ఏర్పాటు చేయాలి

గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర - మర్రిపాడు: మండలం చినమాచనూరు ప్రభుత్వ మద్యం దుకాణం ఎదుట ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం ఆందోళనకు దిగారు. బస్టాండ్ సెంటర్లో రోడ్డుకు, పాఠశాలకు సమీపంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అంతేకాకుండా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. మందుబాబులు పూటుగా మద్యం సేవించి రోడ్డుపై పడిపోతుండడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని వాపోతున్నారు. దుకాణాన్ని గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాన్స్ పార్మర్ తో పొంచి ఉన్న ప్రమాదం

-భయాందోళనలో గ్రామ ప్రజలు -సమస్య ను పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామ ప్రాథమిక పాఠశాల ఎదురుగా తక్కువ ఎత్తు లో ఉన్న ట్రాన్స్ పార్మర్ తో ఏ క్షణా నైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ప్రధానం గా ఈ ట్రాన్స్ పార్మర్ ఎదురు గా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ స్కూల్ ఉండడం తో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు భయాందోళన చెందు తున్నారు. వెంటనే ఈ సమస్య పై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కావలి తాలూకా ప్రెసిడెంట్ ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతులమీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఎన్జీవో సభ్యులందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో ఉద్యోగులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలను, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి,సెక్రటరీ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్, ఉమా శంకర్, ట్రెజరర్ వీరయ్య, మహిళా కార్యదర్శులు మమత, ప్రమీల, ప్రశాంతి, రాణి, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అరుణ్, చైతన్య, నీలిమ, శ్రీవిద్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి బాలికలే రేపటి జాతి నిర్మాతలు కావాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి తాతల కాలం నాటిదని నేటి 21వ శతాబ్దంలో "నేటి బాలికలే రేపటి జాతి నిర్మాతలు" కావాలి అని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు నేడు సీతారాం పురం మోడల్ స్కూల్, కేజీబీవీ లో నిర్వహించిన "సావిత్రిబాయి జయంతి" వేడుకల సందర్భంగా విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. నేడు సీతారాంపురం మోడల్ స్కూల్ , కేజీబీవీ లో నిర్వహించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు "సావిత్రిబాయి జయంతి" వేడుకలలో నెల్లూరు జిల్లా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయినులతో కలిసి పూలమాలతో, పూలతో నివాళులు అర్పించారు.స్త్రీలకు విద్యను దూరం చేసిన సమాజంలో, అక్షరాలు నేర్వలేని అజ్ఞానంలో, జాతియావత్తు కునారిల్లుతున్న అంధకార యుగంలో, భారతావనిలో ఒక వేగుచుక్కలా మెరిసిన తొలి మహిళా ఉపాధ్యా యురాలు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అని ఉద్ఘాటించారు.ఆదర్శ పాఠశాల, కేజీబీవీ విద్యార్థి నులను ఉద్దేశించి సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆ మహానుభావురాలి ఆశయాలు నెరవేరాలంటే మీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక డాక్టరు, ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ, ఒక ఇంజనీరు లాంటి మరెన్నో మహోన్నత పదవులు సాధించి "నేటి బాలికలే రేపటి జాతి నిర్మాతలు" అని రుజువు చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయు లకు సావిత్రిబాయి జయంతి సందర్భంగా "మహిళా ఉపాధ్యాయ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేసి ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ఉపాధ్యా యినులను శాలువా లతో సన్మానించారు. అనంతరం ఆదర్శ పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు "సావిత్రి బాయి జయంతి" సందర్భంగా ఎస్టీయూ క్యాలెండర్ ను అందరూ మహిళా ఉపాధ్యాయులచే ఆవిష్కరింప జేశారు. ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ జమున, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, అందరూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ , కేజీబీవీలలో ఉన్న అన్ని ప్రధాన సమస్యల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, తిమ్మన్న ఎంతో చొరవ చూపుతున్నారని, సమస్య ఏదైనా పరిష్కారం ఎస్టీయూ చూపుతుందని ఆదర్శ పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యా యులకు తెలియజేసి ఏ సమస్యకైనా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సంప్రదించమని, ఈనాటి సావిత్రి బాయి జయంతి ఉత్సవాలకు ఆహ్వానించినందుకు ఎస్టీయూ నెల్లూరు జిల్లా శాఖత రపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు తెలిపారు.

అబ్దుల్ అజీజ్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ భట్రాజు సాధికార సమితి నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్ గా నియమితులైన రచయిత కె.మురళీమోహన్ రాజు మంగళవారం ఉదయం నెల్లూరు హరనాథపురం లోని పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజక వర్గం ఇంచార్జి అబ్దుల్ అజీజ్ ను మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తనకు పదవి వచ్చేందుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అబ్దుల్ అజీజ్ ను మురళీ మోహన్ రాజు శాలువా, కిరీటం, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. మురళీమోహన్ రాజు మాట్లాడుతూ గెలుపే తమ లక్ష్యంగా టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

బాలిక మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలో చేధించిన పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పెళ్లి నిశ్చ యిం చారని ఇంట్లో నుండి పారిపోయిన 16 సంవత్స రాల బాలిక బుచ్చి పరిధి లోని కట్టుబడి పాలెంకు చెందిన బాలిక పదవతరగతి చదువుతున్నట్లు వెల్లడించారు. బాలిక తల్లి పెళ్లి చేయాలని నిశ్చయించడంతో సోమవారం ఉదయం స్కూల్ కు వెళ్తున్నానని వెళ్లడం, స్కూల్ కు రాలేదని తల్లికి తెలపడంతో బుచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, సాంకేతికత ఆధారంగా బాలిక మొబైల్ రైల్వే స్టేషన్ పరిధిలో స్విచ్ ఆఫ్ చేయడంతో సీసీ కెమెరాలు పరిశీలించారు. రైల్వే పోలీసుల సహకారంతో బాలిక విజయవాడ వైపు వెళుతున్నట్లు భావించి, శోధించగా సింగరాయకొండ వద్ద రైలులో బాలికను పోలీసులు గుర్తించారు. క్షేమంగా తీసుకు వచ్చి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాలికలకు పెళ్లి చేయడం చట్టరీత్యానేరమని సూచించి, బాలికను బుచ్చి పోలీసులు అప్పగించారు. సంతోషంతో తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. బుచ్చి రైల్వే పోలీసులను బంధువులు, ప్రజలు ఎస్పీ అభినందించారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి: జెడ్పీటీసీ

ఎక్కడ సమస్యలు అక్కడే అంటున్న ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయముతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు. మంగళవారం మండలంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరైనారు అధికారులు తమ శాఖల పనితీరుపై వివరించారు. వ్యవసాయ శాఖాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలు తక్కువగా కురిశాయని , దాని వల్ల మండలంలో ఎలాంటి పంటనష్టం జరుగలేదని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ మధుబాబు మాట్లాడుతూ రైతు మోటార్లకు మీటర్ల బిగిస్తామనే చెప్పారు. ఆర్డిఎస్ఎస్ ప్రాజెక్టు ద్వారా 8 కోట్ల రూపాయలతో పనులు చేపడతామని చెప్పారు. రైతులకు 9 గంటల కరెంటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో జూనియర్ లైన్ మెన్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అయ్య వారిపల్లి గ్రామంలో రోడ్డు మీద ఉన్న కరెంట్ స్తంభాలను తొలగించాలని సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు విద్యుత్ ఏఈ ని కోరారు. అలాగే పోకూరు గ్రామంలో విధి దీపాలు వెలగడం లేదని ఎన్ని సార్లు చెప్పినా స్పందన లేదని ఎంపీటీసీ విజయలక్ష్మి ప్రశ్నించారు. సిడిపిఓ మాధవి లతా మాట్లాడుతూ మండలంలో మొత్తం 53 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. 45 సెంటర్లు ఎలిమెంటరీ స్కూల్లో విలీనం చేసేందుకు ప్రపోజల్ పంపినట్లు తెలిపారు. నాడు నేడు కింద మూడు పాఠశాలలు శాంక్షన్ అయినట్లు తెలిపారు. ప్రతి నెలా వైఎస్సార్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మయ్య మాట్లాడుతూ పశుపోషకులు వ్యక్తి గత భీమా చేసుకోవచ్చునని తెలిపారు. ఈ బీమాలో 70 శాతం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. మిగిలిన 30 శాతం రైతులు కట్టుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ఇంటూరి భారతి మాట్లాడుతూ గత సమావేశం లో ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలు ఎంత వరకు పరిష్కరించారని అధికారులను నిలదీశారు సమావేశానికి రావటం పోవ టం కాకుండా

సభ్యులు అడిగిన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వచ్చే సర్వసభ్యసమావేశంలో నైనా 70శాతం పనులు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ పొనుగోటి మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, తహశీల్దార్ సుందరమ్మ, ఆర్ఐ నరసయ్య, వ్యవసాయ శాఖాధికారి ఎం హేమంత్ భరత్ కుమార్,పశుసంవర్ధక శాఖ ఏ డీ కె.వి. బ్రహ్మయ్య, హౌసింగ్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం విద్యుత్ శాఖ ఏఈ మధుబాబు, పంచాయతీ రాజ్ ఏఇ గోపిచంద్ రెడ్డి డాక్టర్ శ్రీనివాసులు ఏపీఓ సమీర్ బాషా,ఎంఈఓ రవికుమార్, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ నాయబ్ రసూల్, సీడీపీఓ మాధవీలత, ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, నూకతోటి విజయలక్ష్మి, చౌడబోయిన యానాది, సర్పంచ్ లుఇరుపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, వింజం వెంకటేశ్వర్లు, చెన్నిబోయిన ఓబులకొండయ్య, అనుమోలు అమరేశ్వరి, దార్ల కోటేశ్వరమ్మ పారాబత్తిన కొండమ్మ, దువ్వూరి కృపమ్మ సాదు శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంపు పేరుతో పాత పెన్షన్లు తొలగించడం అన్యాయం: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పెంపు పేరుతో అనేక పాత పింఛన్లను వివిధ కారణాలు చూపుతూ లక్షల్లో పాత పింఛన్లను తొలగించడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్ల పై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులను వివిధ కారణాలు చూపుతూ పింఛన్ తొలగించి వారి నోటి దగ్గర కూడుని లాగేసినట్టే అని ఆయన అన్నారు. పేదలు వారి సొంత ఇంటి కల కోసం అప్పు చేసి మరి ఇంటిని అందంగా నిర్మించుకోవడం వారు చేసిన పాపంగా దాన్ని సాకు చూపిస్తూ మీ ఇంటి విస్తీర్ణం ఎక్కువగా ఉంది అని పింఛన్ తొలగించడానికి పెన్షన్ దారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంపుతున్నామని డబ్బా కొట్టుకుంటూ ఉన్న పింఛన్ తొలగిస్తూ పేదలకు వృద్ధులకు అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా తొలగించిన పింఛన్ల అన్నిటిని పునరుద్ధరించి వారికి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పింఛన్ దారులు అందరితో ప్రభుత్వంపై దండయాత్ర తప్పదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి వై. ఆనందమోహన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు కే మురళి, సిపిఐ నాయకులు ద్రోణాదుల ఆదినారాయణ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చేకూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లపై సభలు సమావేశాలకు అనుమతులు తప్పనిసరి: సీఐ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: రోడ్లపై ఎవరైనా సభలు సమావేశాలు పెట్టాలంటే తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జీవోను విడుదల చేసిందని దాని ప్రకారం ఎవరైనా భారీ సమావేశాలు సభలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా మీటింగ్ లు పెడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రాణాల దక్షిణ కొరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వారు ప్రాంతాలలో మద్యం సేవించడం అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కొంతమంది ద్విచక్ర వాహనాలకు ప్రత్యేకమైన సైలెన్సర్లు వాడుతూ శబ్దాలు వచ్చేలా నడుపుతున్నారని చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

నెల్లూరు జిల్లాలో మరో రఘు రామకృష్ణంరాజు!

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముందస్తు ఎన్నికలు వస్తే వైసీపీ ప్రభుత్వం సంవత్సరం ముందే ఇంటికి పోతుందని మరోసారి ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీకే చెందిన మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి గత కొన్ని రోజుల నుంచి వైసీపీలో గెలిచి వైసీపీ పైనే సంచలన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి ఈరోజు మళ్లీ అదే తరహాలో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సైదాపురం లో జరిగిన వైఎస్సార్ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమకు అధికారం ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిపోయిందని, ప్రభుత్వం సచివాలయాల నిర్మాణానికి ఇచ్చిన సంవత్సర కాలం గడువు కూడా పూర్తయిపోయిందని అయినా ఇప్పటికీ సచివాలయాలు పూర్తి కాలేదని సచివాలయం నిర్మించిన, నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు బిల్లులు రాక ఎన్నో ఇబ్బందులు పడు తున్నారని సంవత్సరం కాలం ముందుగానే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తుందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మా ప్రభుత్వం ఇంటికి పోతుందని సొంత పార్టీపైనే ఘాటైన వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది గతంలో కూడా రెండుసార్లు బహిరంగ సభలోనే ప్రభుత్వ తీరుపై రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. నాలుగు సంవత్సరాలు పూర్తయినా ఏమి అభివృద్ధి సాధించామని ప్రజలను ఓట్లు అడగాలి అని ఒక సారి, తాను అసలు ఎమ్మెల్యే నాన్న అంటూ మరోసారి ఎలా ఎప్పుడు అవకాశం వచ్చినా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి లో మరో రఘురామకృష్ణం రాజులా వ్యవహరిస్తున్న తీరు అధికార పార్టీకి మింగుడు పడడం లేదని తొందర్లోనే ఆనం రామనారాయణరెడ్డి పార్టీ మారే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం:రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వి.పి.ఆర్ విద్య (ఇంగ్లీషు మీడియం) పాఠశాలలో ఈ రోజు 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, వి.పి.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అధ్యక్షురాలు, స్థానిక సలహా కమిటీ, ఎస్వి దేవస్థానం, ఉత్తర భారత దేశ తిరుమల తిరుపతి దేవస్థానములు, న్యూ ఢిల్లీ వారు పాల్గొని ట్యాబ్ లను విద్యార్థులకు అందించారు. డిజిటల్ ఎడ్యుకేషన్ వైపునకు ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థను నడిపించదానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నడుం బిగించి నూతన విద్యావిధానంలో భాగంగా ట్యాబ్లు పంపిణీ చేశారు. అదే విధానాన్ని మన పాఠశాలలోను ప్రారంభించాలని సత్ సంకల్పంతో ఈ ట్యాబ్ లను 8 వ తరగతికి చెందిన 30 మంది విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ తమ లక్ష్యాలను సాధించేందుకు ఇవి సహకరిస్తాయని మిగిలిన తరగతులకు కూడా

ఈ అవకాశం కల్పించాలని తమ ఉదేశ్యాన్ని వెలుపరించారు. ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 8 వ తరగతి విద్యార్థులకు ఈ సదవకాశం ద్వారా డిజిటల్ ఎడ్యుకేషన్ కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని, సాంకేతిక విద్యను శాస్త్రయుక్తంగా వినియోగించుకొని విద్యార్థులు అభివృద్ధి సాదించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సి.ఈ.ఓ, వి.టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

దళితులపై దాడి చేస్తే కేసులు నమోదు చేయరా?

- డీఎస్పీని ప్రశ్నించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - కావలి : దళితులపై దాడి చేస్తే కేసులు నమోదు చేయరా? అని తెలుగుదేశం నేతలు కావలి డిఎస్పీ వెంకట రమణ ను ప్రశ్నించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ మంత్రి పసరా రత్నం, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ బాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు జెన్ని రమణయ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు డిఎస్పీ ని కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలపై చర్యలు తీసుకోవడానికి పోలీసులు వెనకడుగు వేస్తున్నారన్నారు. దగదర్తి మండలం, ఉలవపాళ్ళ పెట్రోల్ బంకు వద్ద జరిగిన సంఘటన అందరికీ తెలుసని, తేజపై దాడి చేసిన వారిపై ఎందుకు 307 కేసు నమోదు చేసి, అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు. అదేవిధంగా కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్ష చెన్నైలోని అపోలో హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని, అతని ఆత్మహత్యాయత్నానికి గురిచేసిన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు చేపట్టలేదన్నారు. ఇలా ఎంతమంది దళితులను పొట్టను పెట్టుకుంటారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కారకులైన వారిపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ అలేఖ్య, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, యేగూరి చంద్రశేఖర్, దేవకుమార్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యే లక్ష్యం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్, ఎంపీటీసీ వడ్లమూడి జయమ్మ, సర్పంచ్ గడ్డం భవాని అన్నారు. మంగళవారం మండలం లోని శాఖవరం ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లు గా తీర్చి దిద్దేలా,పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా 8వ తరగతి విద్యార్థులకు బైజూజ్ కంటెంట్ తో ట్యాబ్ లను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని పేద విద్యార్థులను వారు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కానుకను అందించారని అన్నారు. పోటీ ప్రపంచం తో పోటీ పడేలా ఇప్పటి నుంచే వారికి శిక్షణ ఇచ్చే ఉద్దేశం తో రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ వడ్లమూడి జయమ్మ, సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్ బాబు, సర్పంచ్ గడ్డం భవాని, ఎస్ యంసి చైర్మన్ డి. మాల్యాద్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదు, నాయకులు గడ్డం మాధవరావు, నవులూరి హాజరత్తయ్య, వడ్లమూడి నర్సయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోకి డాక్టర్ లక్ష్మీకృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు యన్.ద్వారకానాథ్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు జి.కళ్యాణి ని సత్కరించారు. ఈ సందర్భంగాపాఠశాల ఉపాధ్యాయుడు సి.హెచ్. బ్రహ్మయ్య మాట్లాడుతూ పూలే దంపతులు తమ జీవితాన్ని సమాజ శ్రేయస్సు కొరకు, విద్యా వ్యాప్తికి, బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి, మహిళా అభ్యుదయానికి, సమాజంలో రుగ్మతలు తొలగించడానికి అంకితం చేశారన్నారు. ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు వారు చూపిన ధైర్య సాహసాలను వివరించారు. వారిని త్యాగాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, జగన్నాధం, శివకుమార్ రెడ్డి, షరీఫ్, రమేష్, ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

గ్రంధిని పరామర్శించిన సిపిఎం నాయకులు

విశాలాంధ్ర - కావలి : అనారోగ్య కారణాల వలన ప్రస్తుతం ఇంటికే పరిమితమైన మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఏఎంసి చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాది శెట్టి ని సిపిఎం నాయకులు పరామర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఎస్.వెంకయ్య, జి.మధుసూదన్ రావు, వై.కృష్ణమోహన్, పి. పెంచల నరసింహాంలు మంగళవారం గ్రంధి నివాసానికి వెళ్లిన ఆయనను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు గత, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నెమరు వేసుకున్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు యానాదిశెట్టిని కోరారు.

'మా కాలనీలో రోడ్డు నిర్మించండి సార్..!'

విశాలాంధ్ర -ఉదయ గిరి: వర్షం కారణంగా మండల పరిధిలోని సర్వరావబాద్ ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. ఉన్న రహదా రి లో గోతులు వేపడంతో వర్షానికి మీరు నిలిచి బురద మయంగా మారి కాలు తీసి కాలు పెట్టే పరిస్థితి లేదని కాలనీవాసులు వాపుతున్నారు. ఈ మార్గంలో వృద్ధులు చిన్నపిల్లలు తరచూ జారి పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు. గ్రామ సర్పంచ్ కు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పెడచెవిన పెడుతున్నారన్నారు. 'మా కాలనీలో రోడ్డును నిర్మించండి సార్..!' అని ఎన్నిసార్లు వేడుకున్నా ఫలితం శూన్యమని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. గంగారావును కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. యామిని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం తిరుమల వెంకటేశ్వర స్వామి ముక్కోటి ద్వార దర్శనం అనంతరం ఉండవల్లికి బయలుదేరిన హైకోర్టు న్యాయ మూర్తి నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం గంగారావుని కలెక్టర్, జిల్లా జడ్జి గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఉలవపాడు: ఉలవపాడు మండలం టీడీపీ కార్యాలయంలో కందుకూరు నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్. ఇంటూరి నాగేశ్వరరావు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ఉలవపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అంచు పోగు వాసు, ఎంపీటీసీ దార్ల ఎలమందమ్మ, నెల్లూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కమిటీ సభ్యుడు ఎం.డి కరీం, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి మద్దసాని మహేంద్ర, వీరేపల్లి గ్రామ పార్టీ ప్రసిడెంట్ మోదుగుల గురవయ్య, మండల అధికార ప్రతినిధి. చింతల సింగయ్య, మండల తెలుగు అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు బడి తల శివప్రసాద్, పసుపులేటి రాము, రావినూతల రవి, చిరు తోటి గిరిబాబు, అమర్ నేని వెంకటరావు, వాయిల శ్రీనివాసులు, మస్తాను, నకళ్ళ హరిబాబు, అమ్మనబ్రోలు మాధవ పాల్గొన్నారు. ఈ మధ్య జరిగిన సంఘటనలో మరణించిన కార్యకర్తలకు సంతాప స్తంతెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు.

అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి కళ్యాణం

-పోటెత్తిన భక్తులు -విద్యుత్ దీపాలతో ఆలయ అలంకరణ

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం రాత్రి శ్రీదేవి భూదేవి కళ్యాణం గౌడ సంఘం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు . ముక్కోటి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. రాత్రి అన్నదానం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. చెన్నకేశవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

ఎస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వలేటివారి పాలెం: ఎస్టీయు వలేటివారిపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయు నూతన డైరీ, క్యాలెండరును ఎంపీడీవో షేక్ రఫీక్ అహ్మద్ , ఎంఈవో కె రవికుమార్ , స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ ఎస్వీబీఎన్ కమల కుమార్ ,ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో షేక్ రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే జయంతి శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ ఎస్టీయు డైరీలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే సర్వీసుకు సంబంధించిన విషయాలు, పిఆర్సి విషయాలు పొందుపరిచారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్షుడు కేపీ జాన్సన్ , ప్రధాన కార్యదర్శి కొణిజేటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు , జిల్లా కౌన్సిలర్ ముల్లూరి మల్లికార్జున , జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు పి కృష్ణయ్య , ఆర్థిక కమిటీ సభ్యులు పెరుగు శంకరయ్య , గుంతోటి శ్రీహరి పాల్గొన్నారు.

ఎంపీ వేమిరెడ్డిని కలిసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక మాగుంట లే అవుట్ లోని ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఆయనను మంగళవారం కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆమె ఎంపికి వివరించారు.

2024 ఎన్నికలను ధీటుగా ఎదుర్కొందాం: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్‌లో పచ్చ జెండా రెపరెపలాడిద్దాం మదమెక్కిన ఏనుగు ను సమిష్టిగా బంధిద్దాం..' అంటూ షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. సోమవారం ,నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి నెల్లూరు నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని డివిజన్ ముఖ్య నాయ కులతో, క్లస్టర్ల వారీగా వేర్వేరు సమీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలను ధీటుగా ఎదుర్కొందామని, అందరం చేయి చేయి కలిపి సమిష్టిగా పనిచేసి నెల్లూరు రూరల్ లో పచ్చ జెండాను రెపరెపలా డిద్దామని నాయకులకు పిలుపు నిచ్చారు. అధికారం, అకస్మాత్తుగా వచ్చిపడిన డబ్బుతో నెల్లూరు రూరల్ లో నటనతో జిమ్మిక్కులు చేస్తున్న మదమెక్కిన ఏనుగును సమిష్టి కృషితో బంధిద్దా మన్నారు. ప్రణాళిక రూపొందించుకునే సరైన రీతిలో అమలు చేస్తే విజయం మనదేనని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎంత ఎండగడితే టీడీపీ విజయానికి అన్ని అడుగులు పడ్డట్టు అని అన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు సురేంద్రబాబు, సాయి బాబా, రాజా నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో ఆనందం

- హైలెవల్ కెనాల్ పనుల పరిశీలనలో ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర -మర్రిపాడు: ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలతో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం కంపసముద్రం సచివాలయం పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేస్తూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అందచేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హైలెవల్ కెనాల్ పనుల నిర్మాణాల విషయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి హైలెవల్ కెనాల్ నిర్మాణ పనుల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మ్యాప్ ను పరిశీలించి ప్రజాభీష్టం మేరకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కంపసముద్రం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన దృష్టికి తీసుకురావడంతో సమస్యల పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సచివాలయాలకు ఇచ్చే అభివృద్ధి నిధుల ద్వారా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి బాలిక చదువుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పం: జేసీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రతి బాలిక చదువుకోవాలన్న సంకల్పంతో పాటు వారి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి బాలిక సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులతో పాటు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సంయుక్తం గా నిర్వహించిన " సబల " కార్యక్రమాన్ని జేసీ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ సీఈఓ చిరంజీవి, విద్య శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి సౌజన్య, ఐటిడిఎ పిఓ మందా రాణి, తదితరులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు గౌరవింపబడిన చోట ఆ సమాజం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు ఎదు ర్కొంటున్న పలు సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలో వినూత్నంగా సబల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, ఈ కార్యక్ర మం ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, లింగ వివక్ష, మహిళలపై హింస, చట్టా ల్లో రక్షణ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలోనే సారా ఉద్యమానికి నాంది పలికారని, అదే స్ఫూర్తి తో రానున్న రోజుల్లో సబల కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతంగా తీసుకెళ్లి ప్రపంచానికి సాటీ చెపుతామన్నారు. మహిళా సాధికారత కోసం, బాలికల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను, పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అమలులో కొంత వెనుకబడి వున్నాయన్నారు. వీటిని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు ఈ అవగా హన కార్యక్రమాలు ఎంతో దోహద పడుతాయన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితమే సావిత్రి బాయి పూలే చేసిన పోరాట ఫలితమే బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాడ్డాయన్నారు. ప్రతి బాలిక శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. శారీరక ఆరోగ్యంలో భాగంగా మంచి పౌష్టికాహారం తీసుకోవడం, ఆటలాడటం, ఎక్సైర్ సైజులు, యోగా వంటి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు బాలికలకు వివిధ అంశాలపై అవగాహనతో పాటు భావ వ్యక్తీకరణ కూడా అవసరమని పేర్కొన్నారు. అలా వున్నప్పుడే బాలికలు, మానసికంగా, శారీరకంగా దృఢంగా వుండటంతో పాటు అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అవకాశం వుంటుందన్నారు. విద్య శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, జడ్పీ సీఈఓ చిరంజీవి, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, ఐసిడిఎస్ పీడీ సౌజన్య, ఐటిడిఎ పిఓ మందా రాణి, ఆర్.ఐ.ఓ రామారావు మాట్లాడుతూ సమా జంలో స్త్రీకి ఎంతో ప్రాముఖ్యత వుందని, నేడు అన్నీ రంగాల్లో పురుషులతో సమానంగా స్త్రీలు పోటీ పడి తాము ఎవరికి

తీసిపోము అని నిరూపిస్తు న్నారన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వున్న కొన్ని కట్టుబాట్లకు లోబడి మహిళలు ముందుకు రాలేని పరి స్థితి వుందన్నారు. పురుషుడు చదువుకుంటే అత నొక్కడే విజ్ఞానవంతుడు అవుతారని, అదే మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం విజ్ఞాన వంతు లవుతారని, మహిళా సాధికారతకు నేడు ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను, పథకాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసు కోవాలని వారు సూచించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు ఇలాంటి అవగాహన తరగతులు దోహదపడ తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి.కె.డబ్ల్యు కళాశాల విద్యార్థినులు అనురాధ, మధులత, యామినీ, ఆలపించిన గేయాలు ఎంతగానో అలరించాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన బేటీ బచావో బేటీ పడావో పుస్తకాన్ని జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. తొలుత భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రాపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రావు, సోషల్ వెల్ఫేర్ డిడి వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గ భవాని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పరిమళ, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆప్త నూతన అధ్యక్షునికి జనసేన నాయకుల స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'పవన్ కళ్యాణ్‌కు ఒకసారి అవకాశం ఇవ్వండి...' అంటూ నెల్లూరు జనసేన తరపున ఆప్తా నూతన అధ్యక్షుల ను స్వాగతిస్తూ ర్యాలీ నిర్వహించారు. జరిగిన ర్యాలీలో అమెరికాలో సేవా సంస్థ ఆప్త నూతన అధ్యక్షుని స్వాగతిస్తూ జనసేన తరపున మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు గునుకుల కిషోర్ దాదాపు 500 మంది జనసేన మద్దతు దారులతో కాపు భవన్లో వారి సన్మాన సభకు వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత భావాలు కలిగి సాటి మనిషికి ఏదో ఒక సహాయం చేయాలని, అభివృద్ధి పథంలో దేశాన్ని నడిపించాలని ఒక సంకల్పంతో మొదటి నుంచి ఏదో ఒక విధంగా సమాజ శ్రేయస్సుకు పాడుతు పడుతున్న తమ నాయకుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. లక్షలాది మంది యువత కలల సాకారానికి శ్రమిస్తున్న సామాజిక వాది, దాదాపుగా 30 కోట్ల రూపాయలు ఆర్థికంగా ఇబ్బంది పడి ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబా లకు అందించిన సేవా తత్పరుడు పవన్ కళ్యాణ్ అని, అతడిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ ఆప్త సంస్థ దాదాపు మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. అమెరికాలోని తెలుగు వారికి సేవలను అందిస్తూ ఐటీ రంగంలో ఉన్నత శిఖరాన్ని అందుకున్న నెల్లూరు వాసి కొట్టే ఉదయ్ భాస్కర్ ఆప్తా అధ్యక్షులుగా ఎన్నికైన తొలిసారిగా నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా జిల్లా జనసేన తరపున అభినందనలు తెలుపుతూ వారిని కలసి జనసేన పార్టీ అధికారంలోకి రావడానికి పవన్ కళ్యాణ్ ని సీఎం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ సత్కరించారు.

'విశాలనయనం' సంపాదకీయ కవిత్వం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రముఖ కవి, రచయిత, సాహితీ వేత్త ఈతకోట సుబ్బారావు రచించిన 'విశాల నయనం' పుస్తకా విష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తు న్నానని 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి అన్నారు. నెల్లూరు అమరావతి ఛాంబర్‌లో మంగళ వారం ఈతకోట సుబ్బారావు రచించిన విశాల నయనం సంపాదకీయ కవిత్వం పుస్తకాన్ని అమరావతి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మహాభారతం రచించిన కవి తిక్కన నడయాడిన నెల్లూరు జిల్లాలో సాహిత్య రంగంలో లబ్ద ప్రతిష్టులైన కవి కోకిల దువ్వూరు రామిరెడ్డి, మరుపూరు కోదండరామిరెడ్డి, బెజవాడ గోపాల రెడ్డి ఇంకా ఎందరో మహాను భావులు సాహితీ సేవ చేసి నెల్లూరు జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని, ఆ కోవలోనే ఈతకోట సుబ్బారావు తన మంచి మంచి రచనలతో సాహితీ సేవ చేస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కవి, రచయిత ఈతకోట సుబ్బారావు మాట్లాడుతూ విశాలాక్షి పత్రికలో పదమూడు ఏళ్లగా సంపాదకుడుగా పత్రికను తీసుకు రావటమే కాకుండా గ్రామీణ ప్రాంతాల సమస్యల నుంచి అంతర్జాతీయ సమస్యలను ప్రస్తావించటం కాకుండా వాటిని కవత్వీకరించటం చేశానన్నారు. సాహిత్య రంగంలో పెద్దల స్ఫూర్తితో తాను ఈ సంపుటిని వెలువరించినట్లు తెలిపారు. సాహితీ సేవ చేస్తున్న విశాలాక్షి సాహిత్య మాసపత్రిక నిర్వాహకులు కోసూరు రత్నం కు అంకితం ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రచయిత, సాహితీవేత్త డా. కాళిదాసు పురుషోత్తం, తెలుగు భాషోద్యమ సమితి నాయకులు రచయిత చలంచర్ల భాస్కర్ రెడ్డి, రచయిత డా.గంగిశెట్టి శివకుమార్, విశాలాక్షి సాహిత్య మాసపత్రిక నిర్వాహకులు కోసూరు రత్నం, కళాసంఘాల కన్వీనర్లు దోర్నాల హరిబాబు, పాడుతా తీయగా భాస్కర్, నేదురుమల్లి హరనాథరెడ్డి, షేక్ అమీర్ జాన్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు మినిబైపాస్ రోడ్డు వద్ద పూలే విగ్రహానికి టీడీపీ నెల్లూరు నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ధర్మవరం గణేష్ కుమార్ , కల్వకుంట భాస్కర్ , టీడీపి సీనియర్ నాయకులు పఠాన్ బాష , మనీర్ , సిద్దకళాచారి , కంచి మల్లికార్జున్ రెడ్డి , ఖజానా బ్రహ్మయ్య , కోటపాటి రాజ , కల్వకుంట సుధా , షేక్ బాబు , పోలినేని నాగేశ్వరరావు ,వీరమల్లు చంద్ర , పెళ్లూరు రమేష్ , పనాబాక రాజ పాల్గొన్నారు.

బిటిఎ ఆధ్వర్యంలో: బిటిఎ నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ జిల్లా ఇన్చార్జి డిఇవో, ఆర్‌జెడి సుబ్బారావు, గ్లోరి కుమారి, సుధీర్ బాబు, నెల్లూరు ఎంఇవో తిరుపాల్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బిటిఎ ఉపాధ్యాయురాలైన షేక్ గౌసియా,పి దీప్తి,సిహెచ్ ఇందిరా ఎస్ సౌజన్య,ఆర్ సునీత,ఎం శిరీష, పి శాంతిహిత, పి మంజుల, జె శిరీష, షేక్ పర్వీన్, ఓ ప్రశాంతి, పి నివేదితను డిఇవో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బిటిఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర ఆడిట్ సెక్రటరీ డి మాలాద్రి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు బి భాస్కరయ్య, స్వర్ణ రమేష్ బాబు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: జ్వరం ఒళ్ళు నొప్పులు తదితర వ్యాధుల పట్ల ప్రజలు వైద్యుల సలహాలతో అప్ర మత్తంగా ఉండాలని ఏఎస్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మంజులమ్మ ప్రజలకు తెలిపారు. ఎఎస్ పేట మండలం పెద్దఅబ్బీ పురంలో మంగళ వారం ఫామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తో వైద్య శిబిరం నిర్వహించారు. పెద్దబ్బీపురంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ లో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జ్వరాలు ఉన్న వాళ్లను ఇంటికి వెళ్లి పరామర్శించి తగు సూచనలు, ట్రీట్మెంట్ ఇచ్చారు. బాలింత స్త్రీ ని ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్యం గురించి అడిగి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. చాలా చోట్ల ప్రైవేట్ హాస్పిటల్ లో డెంగీ కిట్ ద్వారా పరీక్షించి పాజిటివ్ వచ్చిందని చెప్పటం ద్వారా ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆత్మకూరు నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో ఎలీషా టెస్ట్ ద్వారా పాజిటివ్ వస్తేనే డెంగ్యూ వ్యాధిగా గుర్తించాలని ఆమె సూచించారు.

సావిత్రిబాయి పూలే నేటి మహిళకు ఆదర్శం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సంఘ సంస్కర్త, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే నేటి తరం మహిళలకు ఎంతో ఆదర్శమని ముత్తుకూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చెంచు రామయ్య తెలిపారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల ఏసి, పాఠశాలలో సీనియర్ అయిన మహిళ ఉపాధ్యాయురాలు అనంత లక్ష్మి కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

సావిత్రిబాయి 192 ఆ జయంతి సందర్భంగా స్థానిక వి ఆర్ సి సెంటర్ ఐడిబిఐ బ్యాంక్ పైన వున్న బీసీ యువజన సంఘం ఆఫీస్‌లో మహిళ విద్యార్థులచే బీసీ యువజన సంఘం అధ్యక్షులు షేక్.అబ్దుల్ కలాం, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణ యాదవ్, నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

వివిఎస్‌యులో: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వివిఎస్ యు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పరిపాలన విభాగం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ మాట్లా డుతూ ఆమె జీవితమే ఈనాటి ఉపాధ్యాయులకు ఒక గొప్ప సందే శమ న్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు ఈ సందర్భంగా మహిళా అధ్యా పకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుజా ఎస్ నాయర్, డీన్ డా. సి హెచ్ విజయ, డా. సి ఎచ్ సాయి ప్రసాద్ రెడ్డి, సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. కె. సునీత. డా. కె. విధ్యా ప్రభాకర్, డా. ఆర్ మధుమతి . సుజయ్, డా. టీ విజేత, డా. శ్రీకన్యరావు, డా. కిరణ్మయి, ఇతర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు ఘన సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠ శాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల మహేందర్ రెడ్డి విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యా యినులు సంధ్యారాణి, మాధవి, వినీత రాశిలను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి, విద్యార్థులు పాల్గొన్నారు.

చుంచులూరులో ముద్దులూరు వెంకటరాజు స్మారక సంక్రాంతి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-మర్రిపాడు: సంక్రాంతి పర్వదిన సందర్భంగా మర్రిపాడు మండలం చుంచులూరు మాజీ సర్పంచ్ లేట్ ముద్దులూరు వెంకటరాజు జ్ఞాపకార్థం ప్రముఖ బిజెపి నాయకులు ఎన్.వీ. సుబ్బరాజు ఆధ్వర్యంలో చుంచులూరు గ్రామంలో క్రికెట్,బాల్ బ్యాడ్మింటన్, వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ పోటీ మొదటి బహుమతి రూ.20,000 రెండో బహుమతి రూ.15000,బాల్ బ్యాడ్మింటన్ మొదటి బహుమతి రూ.5000 రెండో బహుమతి రూ.3000, వ్యాసరచన మొదటి బహుమతి రూ.1500 రెండో బహుమతి రూ.1000 మూడో బహుమతి రూ.500,ముగ్గుల పోటీలు మొదటి బహుమతి రూ.4000 రెండో బహుమతి రూ.3000 మూడో బహుమతి రూ.2000 నాలుగో బహుమతి రూ.1000 ఐదవ బహుమతి రూ.500 అందజేయ నున్నారు. ఈ క్రీడలను 4వ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించి 16వ తేదీన విశిష్ట అతిథుల చేతుల మీదుగా రాజుపాలెం గ్రామంలో బహుమతి ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, విందు భోజనం ఏర్పాటు చేయ నున్నారు. వివరాలకు కలిశెట్టి రాజేంద్ర కుమార్-9441030226, ముద్దులూరునాగరాజు 9440887670 ఫోను నెంబరును సంప్రదిం చాలని పేర్కొన్నారు.

ముగ్గురమ్మల తిరునాళ్లు

విశాలాంధ్ర-నెల్లూరు: అల్లూరు ఊరు గ్రామ దేవతలైన గంగమ్మ కలుగోలమ్మ పోలేరమ్మ ముగ్గురమ్మలకు మంగళవారం ఘనంగా మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరునాళ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎప్పటిలాగానే ఆనవాయితీగా వస్తున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి వద్ద నుంచి పోలేరమ్మకు సద్దే కుండలను తీసుకొని విష్ణువర్ధన్ రెడ్డి సతీమణి శివప్రియ మహిళలందరూ మహిళలు అందరితో కలిసి తప్పెట్లతో ఊరేగింపుగా వెళ్లి పోలేరమ్మ గుడికి వెళ్లి ఊరేగింపుగా తీసుకువెళ్లిన సద్దిని అక్కడ ఉంచి పోలేరమ్మను బిడ్డందు గొడ్డందు పాడిపంటల కల్పవల్లిగా వేడుకుంటారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని జమీన్ ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంతో పాటు ఎస్సీ, కాలనీలలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకు న్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు ను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు కనపడలేదా?: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'కళ్లకు సాక్షి గంతలు కట్టుకున్న మీకు ప్రజలకు పడుతున్న ఇబ్బందులు మంత్రి రోజాకు కనపడటం లేదా?' అని జనసేన నాయకులు గునుకుల కిషోర్ ప్రశ్నించారు. టూరిజం శాఖ పర్యాటక శాఖలో పూచిక పుల్లంత అభివృద్ధిని సాధించని ఆమె రాజకీయానికి అనర్హులు అన్నారు. వచ్చే నగరి ఎన్నికలలో ప్రజాక్షేత్రంలో రోజా ఓటమి ఖాయం అన్నారు. రాష్ట్రం రావణ కాష్టంగా ఉందని, ఎటు చూసినా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించాలంటే ఒకసారి పవన్ కళ్యాణ్‌కి ఓటు వేసి గెలిపించండి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు ప్రశాంత్ గౌడ్, రాజా, హేమంత్ యాదవ్, అమీన్, షాజహాన్, ప్రతాప్ పాల్గొన్నారు.

ర్యాలీలు, సభలపై నిషేధం కుట్రలో భాగమే

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: 'టీడీపీ కార్యక్ర మాలకు వస్తున్న స్పందనను చూసి జీర్ణించుకోలేక పోయారని, ఏపీ నియంత రాజ్యం కాదని జగన్ రెడ్డి గుర్తుంచు కోవాలని ప్రభుత్వ ఉత్తర్వులను ఉపేక్షించం..తాడోపేడో తేల్చుకుంటాం..' అని నెల్లూరులో మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ ప్రభుత్వం కొత్త రూల్ తెచ్చిందని, రోడ్లపై ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు, సభలు నిర్వహించకూడదట, ఇవే ఉత్తర్వులు గతంలో ఉంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చుండేది కాదేమో అప్పట్లో మహాత్మా గాంధీ చేసిన పోరాటాలన్నీ రోడ్లపైనే జరిగాయన్నారు. ఇటీవల గుజరాత్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓటేసిన తర్వాత సెక్యూరిటీని పక్కన పెట్టి వేలాది మంది ప్రజలతో కలిసి రోడ్డుపై నడిచారుజగన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన ఉత్తర్వులతో ఇకపై నిరసన కార్యక్రమాలను పల్లెల్లోని పొలాలు, కాలువలు, చెరువుల్లో నిర్వహించాలేమో అన్నారు. గుంటూరు ఘటన దురదృష్ట కరం..ఆ ఘటన జరిగిన 10 నిమిషాల్లోనే మంత్రి అక్కడకు వెళ్లారని, ఇప్పుడు అర్ధరాత్రి ఈ ఉత్తర్వులు ఇచ్చారని, వీటన్నింటిని చూస్తే ఈ ఘటనల వెనుక కుట్ర ఉందనే అనుమానం కలుగుతోందన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎస్ఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో విశ్వ సాయి కళాశాలలో గత నెల 29వ తేదీ 900 మంది విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో విజేతలకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి కంటే కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ కోశాధికారి దుబ్బుగుంట శ్రీనివాసులు, డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు సతీష్, ఎస్ఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నెల్లూరు రూరల్ సహాయ కార్యదర్శి సిసింద్రీ, ఎస్ఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ మొదట సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మేకపాటికి బ్రహ్మరథం పట్టిన జలదంకి

విశాలాంధ్ర- జలదంకి: ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతి కుమారిలకు జలదంకి మండలం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగున పూల వర్షం కురిపించారు. అడుగడుగున పూల వర్షం కురిపించారు. మంగళవారం జలదంకి లోని స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన నూతన పెన్షన్ల పంపిణీ, వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ద్వారా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కార్యకర్తలు, వాలంటీర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరికీ పేరు తెలియని నేతలు కూడా ఉదయగిరి టికెట్ వారికే అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు వైయస్సార్ ఆకస్మిక మరణం సమయంలో వైయస్ కుటుంబానికి మేకపాటి కుటుంబం అండగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా తమ కుటుంబం పదవులను కూడా తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి అండగా నిలిచామన్నారు. 2019లో జరిగిన ఎన్నికల ముందు కూడా 52 మంది మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి టికెట్ ఇవ్వవద్దంటూ వైయస్ జగన్మోహన్ రెడ్డి దగ్గరకు వెళ్లారని, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిమేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అని అక్కడకి వెళ్లిన వారికి చెప్పడమే కాకుండా వారందరినీ పార్టీ విజయానికి కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని, మరల 2024 లో కూడా తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తారని, ప్రజల ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయని అభివృద్ధి దయంగా పనిచేస్తున్నానని ఆయన అన్నారు. వైయస్సార్ కుటుంబం, మేకపాటి కుటుంబం ఎప్పటికీ ఒకటిగానే ఉంటుందన్నారు. కొందరికి పార్టీలో సముచిత స్థానం కల్పించి, మండల స్థాయి పదవులు ఇచ్చి ఆదరిస్తే వారే తనపై తప్పుడు ప్రచా రాలు చేస్తున్నారన్నారు. తన వద్దకు వచిన నేతలందరినీ నెత్తిన పెట్టుకుంటానని అదే అలుసుగా తీసుకొని టికెట్ల ప్రచారంలో కొందరు నేతలు మునిగి తేలుతున్నారన్నారు. వారు పగటి కలలు మానుకోవాలని , 2024లో కూడా టికెట్ నాదే, విజయము నాదేనంటూ ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి లను అభినందించారు. జలదంకి మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారగ్రహారం యువ నాయకులు గుర్రం దనీష్ రచించిన ఎమ్మెల్యే పై పాటల సీడీలను ఆవిష్కరించారు. ప్రచార కార్యదర్శి శాంతి కుమారి గుర్రం ధనుష్ తన సోదరుడు వంటి వాడని, ఎమ్మెల్యేని అర్థం చేసుకుని రాసిన పాటలు తనకు కన్నీళ్లు తెప్పించాయన్నారు. గుర్రం ధనుష్ కు లక్ష రూపాయలను బహుమతిగా అందజేశారు. తాను కార్యకర్తనే అంటూ పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తగానే పనిచేస్తున్నానంటూ, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సభాముఖంగా శాంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, తహశీల్దార్ పద్మావతి, జడ్పిటిసి వంటేరు శివ లీలమ్మ, వైస్ ఎంపీపీ పాలవల్లి మాలకొండ రెడ్డి, జలదంకి సర్పంచ్ అనురాధ, కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్, వేములపాడు సర్పంచ్ కృష్ణారెడ్డి, జమ్మలపాలెం సర్పంచ్ శ్రీ వేణి, ఎంపీటీసీలు, నాయకులు ఇస్కా మదన్మోహన్ రెడ్డి, సురే శేషారెడ్డి, గుమ్మడి రమేష్, కోర్సపాటి రామిరెడ్డి, వల్లంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, గుర్రం జగ్గయ్య నాయుడు, గద్దె బ్రహ్మయ్య, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, రామాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.